

**కరపత్రాల ఆవిష్కరణలో షాలినీ మీనన్, సత్యనారాయణ, శచీదేవి**

# రూ. 20 ప్రీమియంతో రెండు లక్షల ప్రమాద బీమా

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: పీఎంఎస్ బీవై ద్వారా రూ.20 ప్రీమియంతో రెండు లక్షల ప్రమాద బీమా పొందవచ్చని యూనియన్ బ్యాంకు విశాఖ జోనల్ హెడ్ షాలిని మీనన్ పేర్కొన్నారు. పట్టణంలోని శంకరన్ సమావేశ మందిరంలో లీడ్ బ్యాంకు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా విజయనగరం రీజియన్ ఆధ్వర్యంలో జన సురక్ష శిబిరం ఏర్పాటైంది. 18 నుంచి 55 ఏళ్ల వ్యక్తులు రూ.436 ప్రీమియం చెల్లిస్తే సహజ/ప్రమాద మరణం సంభవిస్తే రూ.2 లక్షల వరకు బీమా పొందవచ్చన్నారు. పీఎంజేజేబీ, పీఎంఎస్‌బీవై, ఏపీవై, రైతు కార్డులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ హెడ్ జితేంద్ర శర్మ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ శచీదేవి, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, బ్యాంకు సిబ్బంది, అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.